# ముందున్న మార్గం

## Lake Washington స్కూలు డిస్ట్రిక్ట్ K-1 కుటుంబాల కొరకు గైడ్










Lake Washington School District

**K-1 కుటుంబాల కొరకు లేక్ Lake Washington School District గైడ్** మేం స్కూళ్లు పున:ప్రారంభిస్తున్నాం కనుక విద్యార్థులు మరియు సిబ్బందిని సాధ్యమైనంత వరకు సురక్షితంగా ఉంచేందుకు మా ఆపరేషనల్ ప్రక్రియల్లో మేం చేపట్టిన అనేక మార్పులను హైలైట్ చేసేందుకు డిజైన్ చేయబడింది.

క్యాంపస్‌కు మరింత మంది విద్యార్థులను తిరిగి రప్పించే ప్రణాళికలపై మేం నిరంతరం పనిచేస్తాం మరియు అవి అభివృద్ధి చెందుతున్న కొద్దీ ఈ ప్లాన్‌లకు సంబంధించిన అదనపు సమాచారాన్ని కుటుంబాలు మరియు సిబ్బందికి అందిస్తాం.

ఈ గైడ్ చదివినందుకు మరియు విద్యార్థులు మరియు సిబ్బంది అందరి భద్రత కొరకు మాతో భాగస్వామ్యం నెరిపినందుకు మీకు ధన్యవాదాలు.

మా పాత్‌వే ఫార్వర్డ్(Pathway Forward) ప్లాన్‌పై తాజా అప్‌డేట్‌లు మరియు సమాచారం కొరకు, సందర్శించండి. www.lwsd.org/Pathway-Forward

చివరిగా అప్‌డేట్ చేసింది: 2/1/2021

## ఫిబ్రవరి నుంచి ప్రారంభించి, మా చిన్నారి అభ్యాసకులను తిరిగి క్లాస్‌రూమ్‌లను తీసుకురావడం ప్రారంభిస్తాం (1-21-2021 నాటికి):

- గురువారం, ఫిబ్రవరి 18: కిండర్‌గార్టెన్ & ఫస్ట్ గ్రేడ్ విద్యార్థులు
- ఎర్లీ-మిడ్ మార్చి: గ్రేడ్ 2-3 విద్యార్థులు
- మిడ్-లేట్ మార్చి: గ్రేడ్ 4-5 విద్యార్థులు
- TBD: మిడిల్ స్కూలు విద్యార్థులు (గ్రేడ్‌లు 6-8)
- TBD: మిడిల్ స్కూలు విద్యార్థులు (గ్రేడ్‌లుGrades 9-12)




## మార్గదర్శకాల సూత్రాలు

మా పనికి ముఖ్యంగా దిగువ మార్గదర్శక సూత్రాలు మరియు కట్టుబాట్లు ఉంటాయి.

- విద్యార్థులు, సిబ్బంది మరియు కుటుంబాల ఆరోగ్యం మరియు స్వస్థతకు రక్షణ కల్పించడం.
- మహమ్మారి ద్వారా తీవ్రతరమైన జాతి, సామర్థ్యం, సామాజిక ఆర్థిక స్థితి, మరియు భాషకు సంబంధించిన అసమానతలను సానుకూలంగా పరిష్కరించడం జరుగుతుంది.
- ప్రతి విద్యార్థిని విద్యావంతుడిని చేయడం.
- ప్రతి విద్యార్థితో చురుకైన, స్థిరమైన మరియు అర్థవంతమైన సంబంధాలను ధృవీకరించండి.
- మా కుటుంబాలను నిమగ్నం చేయడం.

దిగువవాటితో కూడిన సరళమైన ప్లాన్‌లు అభివృద్ధి చేసే పనులు రిటర్న్ టూ స్కూలు టాస్క్ ఫోర్స్ మరియు వర్క్ గ్రూపులకు అప్పగించబడింది:

- హెల్త్ ఏజెన్సీ మార్గదర్శకాలకు అనుగుణంగా కరోనావైరస్ వ్యాప్తిని నిర్మూలించడం మరియు తగ్గించడం;
- సిబ్బంది మరియు విద్యార్థులను సురక్షితంగా ఉంచుతుంది మరియు సామాజిక-భావోద్వేగ స్వస్థత మరియు ఇంటరాక్షన్‌లకు మద్దతు నిస్తుంది.
- ప్రతి విద్యార్థి అభ్యసనకు సమీకృత ప్రాప్యతకు ప్రాధాన్యత కల్పించడం;
- ఈ సంవత్సరం మేం మూసి ఉన్న సమయం కంటే గణనీయంగా మెరుగైన రీతిలో స్టాఫ్ మరియు విద్యార్థులు అభ్యసనకు తిరిగి వచ్చేందుకు అవకాశం కల్పిస్తుంది.
- కుటుంబాలకు మద్దతు ఇవ్వడం:

# ఈ విషయంలో మనందరం కలిసి ఉన్నాం!

Lake Washington School District

విద్యార్థులు మరియు ఉద్యోగుల కొరకు సురక్షితమైన మరియు ఆరోగ్యవంతమైన స్కూళ్లు మరియు డిస్ట్రిక్ట్ సదుపాయాలను సృష్టించడం మా అత్యంత ప్రాధాన్యతాంశం. Lake Washington స్కూల్ డిస్ట్రిక్ట్ మన స్కూలు కమ్యూనిటీ కొరకు వివిధ రకాల నిర్ణయాలు తీసుకోవడానికి Seattle/King కౌంటీ పబ్లిక్ హెల్త్‌తో భాగస్వామ్యం కలిగి ఉంది. ఈ భాగస్వామ్యంలో విద్యార్థులు, కుటుంబాలు మరియు సిబ్బంది యొక్క ఆరోగ్యాన్ని ధృవీకరించే క్లోజ్ కమ్యూనికేషన్ మరియు కన్సల్టేషన్‌లు సహా ఉంటాయి.

ఒకరినొకరు సురక్షితంగా ఉంచుకోవడానికి మనందరం తీసుకోగల కొన్ని దశలు ఇవి:

We are in this TOGETHER

Lake Washington School District

4 Learning Communities
1 District
4 All Kids

Lake Washington School District

414 ALL KIDS

## సురక్షితంగా ఉండండి:

- మీ చేతులు రెగ్యులర్‌గా శుభ్రం చేసుకోండి (ప్రతిసారి కనీసం 20 సెకండ్లపాటు)
- మీ దూరాన్ని గమనించండి (ఆరు అడుగుల భౌతిక దూరం పాటించండి)
- మీమాస్క్ ధరించండి
- ఒకవేళ మీకు అస్వస్థతగా ఉన్నట్లయితే ఇంటి వద్దనే ఉండండి.

## రోజువారీ హెల్త్ చెక్:

- స్కూల్‌కు రావడానికి ముందు కుటుంబాలు వారి విద్యార్థులు మరియు ఇతర కుటుంబ సభ్యులను తనిఖీ చేయాలి.
- ఉద్యోగులు పనికి రావడానికి ముందు వారిని మరియు వారి కుటుంబాలను కూడా చెక్ చేయాలి.
- ఒకవేళ మీరు లేదా మీ తక్షణ కుటుంబసభ్యులు అస్వస్థతతో ఉన్నా లేదా సంభావ్య కోవిడ్ లక్షణాలను ప్రదర్శిస్తున్నట్లయితే, **ఇంటి వద్దనే ఉండండి.**

## బాధ్యతాయుతమైన రిపోర్టింగ్:

- మీరు లేదా మీ తక్షణ కుటుంబంలో ఎవరైనా కోవిడ్-19 కొరకు పాజిటివ్ టెస్ట్ చేయబడినా, COVID-19 టెస్ట్ రిజల్ట్ కొరకు వేచి ఉన్నట్లయితే, లేదా కోవిడ్-19 పాజిటివ్ కేస్‌తో నేరుగా కాంటాక్ట్ అయితే, **దయచేసి దానిని రిపోర్ట్ చేయండి.**
- ఉద్యోగులు వారి పాజిటివ్ రిజల్ట్‌ని వారి బిల్డింగ్ యొక్క కోవిడ్-19 సూపర్‌వైజర్‌కు వెంటనే నివేదించాలి.
- కుటుంబాలు మరియు విద్యార్థులు పాజిటివ్ రిజల్ట్‌ని స్కూలు నర్సు లేదా స్కూలు అడ్మినిస్ట్రేటర్‌కు వెంటనే నివేదించాలి.


Centers for Disease Control (CDC) ప్రకారంగా, కోవిడ్- 19 రోగలక్షణాల్లో ఇవి ఉంటాయి:

- 100.4 లేదా అంతకంటే ఎక్కువ జ్వరం
- దగ్గు
- శ్వాస తక్కువగా తీసుకోవడం లేదా శ్వాస తీసుకోవడం
- చలి
- అలసట
- కండరాల నొప్పి లేదా శరీర నొప్పులు
- తలనొప్పి
- రుచి లేదా వాసన భావన కోల్పోవడం
- గొంతు నొప్పి
- ముక్కు రద్దీ లేదా ముక్కు కారడం
- వికారం లేదా వాంతులు
- డయేరియా, మరియు/లేదా
- డాక్యుమెంట్ చేయబడ్డ ముందస్తు పరిస్థితికి సంబంధం లేని కొత్త అస్వస్థత యొక్క ఇతర సూచనలు

మా జనాభాలోని కేసులకు వేగంగా ప్రతిస్పందించడానికి, తదుపరి దశలు మరియు సపోర్ట్ అందించడానికి, భద్రతను గరిష్టం చేయడానికి, గోప్యతను నిర్వహించడానికి మరియు క్వారంటైన్ అంతటా అభ్యసన కొనసాగింపును ధృవీకరించడానికి Lake Washington School District (LWSD) కోవిడ్ సేఫ్టీ ప్లాన్, Emergency Coordination Center (ఎమర్జెన్సీ కో ఆర్డినేషన్ సెంటర్) (ECC), మరియు పాజిటివ్ కేస్ రెస్పాన్స్ టీమ్‌లు ఏర్పాటు చేయబడ్డాయి.

# ఫేస్ కవరింగ్‌లు

## ఫేస్ కవరింగ్‌లు




**క్యాంపస్‌లు మరియు బస్సులు అన్నింటిలోనూ మాస్క్‌లు అవసరం.**

ఫేస్ కవరింగ్‌లు కొవిడ్-19 నుంచి మిమ్మల్ని సంరక్షిస్తాయి,వైరస్ ఇతరులకు వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి సహాయపడతాయి. Washington State Department of Health మరియు డిస్ట్రిక్ట్ భద్రతా ప్లాన్‌కు అనుగుణంగా ఉద్యోగులు, విద్యార్థులు మరియు బిల్డింగ్ సందర్శకులు అందరూ కూడా సంరక్షణాత్మక ఫేస్ కవరింగ్‌లు ధరించాలి. ప్రజలు ఆరు అడుగుల దూరంలో ఉండలేని అన్ని పబ్లిక్ ఇండోర్ స్థలాలు మరియు అవుట్‌డోర్ స్థాల్లో ఫేస్ కవరింగ్‌లు అవసరం అవుతాయి.

డిస్ట్రిక్ట్ సేఫ్టీ ప్లాన్‌లో పేర్కొన్న నిబంధనలు మరియు ప్రక్రియల ప్రకారంగా మినహాయింపులు ఇవ్వవచ్చు. ఫేస్ కవరింగ్ కొరకు ప్రత్యామ్నాయ ఆప్షన్‌ల గురించి సిబ్బంది తమ బిల్డింగ్ కొవిడ్-19 సూపర్‌వైజర్‌తో కలిసి పనిచేయాలి.

LWSD ఉద్యోగులు మరియు విద్యార్థులదరికీ క్లాత్ మరియు డిస్పోజబుల్ ఫేస్ కవరింగ్‌లు అందిస్తుంది.

దిగువ జాబితా చేసిన Center for Disease Control (CDC) మార్గదర్శకాలను కలిగి ఉన్నట్లయితే సిబ్బంది మరియు విద్యార్థులు తమ స్వంత ఫేస్ కవరింగ్‌లను ఉపయోగించవచ్చు. ఒకవేళ విద్యార్థి లేదా స్టాఫ్ మెంబర్ వారి ఫేస్ కవరింగ్ తీసుకొని రావడం మర్చిపోయినా, వేరేచోట పెట్టినా లేదా పోగొట్టుకున్నా, మిగిలిన రోజు కొరకు ఉపయోగించడానికి డిస్పోజబుల్ 3-ప్లై మాస్క్ లభ్యం అవుతుంది.




**CDC ఫేస్ కవరింగ్‌ని ఇలా వివరిస్తుంది:**

- **నోరు మరియు ముక్కుపైన ఫ్యాబ్రిక్ కవరింగ్.**
- **దృఢంగా ఫిట్ అవుతుంది, అయితే ముఖంపైపు సౌకర్యవంతంగా ఉంటుంది.**
- **టైలు లేదా ఇయర్ లూప్‌లతో సురక్షితంగా ఉంచాలి.**
- **ఫ్యాబ్రిక్ యొక్క అనేక పొరలను చేర్చాలి.**
- **పరిమితి లేకుండా శ్వాసించేందుకు అనుమతించాలి.**
- **పాడైపోకుండా లేదా ఆకారం మారకుండా మెషిన్‌పై ఎండబెట్టి, లాండర్ చేయగలుగుతారు.**

*గాటర్స్, బందానాస్ మరియు స్కార్ఫ్‌లు క్లాత్ ఫేస్‌మాస్క్‌ల వలే రక్షణ అందించలేవని CDC గుర్తించింది. అందువల్ల, అవి ఫేస్ కవరింగ్ యొక్క ఆమోదయోగ్యమైన రూపాలు కావు.*

ఫేస్ కవరింగ్‌లు, వ్యక్తిగత పరిశుభ్రత మరియు వ్యాప్తిని నిరోధించే విధానాలకు సంబంధించి సైనేజీ పోస్ట్ చేయబడింది.


**క్లాస్‌రూమ్‌లు: క్లాస్‌రూమ్‌ల్లో విద్యార్థులు మరియు సిబ్బంది కొరకు ఫేస్ కవరింగ్‌లు అవసరం అవుతాయి.**

- పెద్ద స్థలాలు:
  - విద్యార్థులు మరియు సిబ్బందికి కెఫటేరియా, ఉమ్మడి ప్రాంతాలు, జిమ్, ప్లేగ్రౌండ్, బయట మరియు బహిరంగ ప్రదేశాల్లో ఫేస్ కవరింగ్‌లు అవసరం.
  - పెద్ద గ్రూపులను పరిమితం చేయడానికి బిల్డింగ్ కార్యకలాపాలు సవరించబడతాయి.
- విరామం:
  - విరామ సమయంలో ఫేస్ కవరింగ్‌లు అవసరం.
  - 6 అడుగుల సామాజిక దూరం ఉన్నంత వరకు విద్యార్థులు బయట ఒక చిన్న "మాస్క్ బ్రేక్" తీసుకోవడానికి మాస్క్ తొలగించవచ్చు.

# హెల్త్ స్క్రీనింగ్/అటెస్టేషన్

Lake Washington School District

**కొవిడ్-19 లక్షణాలు లేదా కొవిడ్-19 కొరకు పాజిటివ్‌గా టెస్ట్ చేసిన వ్యక్తులతో ఎలాంటి కాంటాక్ట్‌లు లేవని ధృవీకరించుకోవడానికి విద్యార్థులు మరియు సిబ్బంది విధిగా ప్రతి ఉదయం హెల్త్ చెక్‌ని పూర్తి చేయాలి.**


Lake Washington School District
FEBRUARY 2021
Risk and Safety Services

COVID19 Elementary Student Attestation Form
Supplemental Document for: COVID19 Supervisor, Attestation & Screening Coordinator

The Washington Departments of Health and Labor & Industries requires school districts to screen all students to determine if the student has COVID-19 or has been in close contact with an individual exposed to COVID-19.

STUDENT NAME ____________ DATE ____________

SCHOOL ____________ GRADE/TEACHER ____________

In the past 24 hours has your student experienced any of the following symptoms.

- Fever of 100.4 or above
- Cough
- Shortness of Breath or Difficulty Breathing
- Chills
- Loss of Taste or Smell
- Fatigue*
- Muscle Pain or Body Aches*
- Headache*
- Sore Throat*
- Congestion or Runny Nose*
- Nausea or Vomiting*
- Diarrhea*
- Other signs of new illness that are unrelated to a preexisting condition (such as seasonal allergies

*A short-term symptom – if a student has **only one** of these symptoms and the symptom begins and resolves in less than 24 hours **AND** no known COVID-19 exposure (close contact). A student can return to school the next day if the short-term symptom resolves. A COVID-19 test is not required.*

YES ____________ NO____________

1. Has your student been in close contact with anyone with confirmed COVID-19?
*Close contact includes; been within 6 feet of a person with COVID 19 for a combined total of 15 mins or more within a 24 hour period; **OR** live in the same household as a person with COVID-19; **OR** cared for a person with COVID-19; **OR** been in direct contact with saliva or other body secretions from a person with COVID-19.*
2. Does anyone in your household have COVID-19 like symptoms &/or is anyone in your household being tested for COVID-19?
3. Has your student had a positive COVID-19 test for active virus in the past 10 days?
4. Within the past 14 days, has a public health or medical professional told your student to self-monitor, self-isolate, or self-quarantine because of concerns about COVID-19?

**If you answer YES to any of these questions, stay home and contact your school.**

YES____________ NO____________

**If you answered yes to any of the above, please do not bring your child to school and follow the attendance policy.**

I attest that the responses regarding my child given above are true and accurate to the best of my knowledge.

Parent/Guardian Signature ____________ Daytime Phone ____________ Date ____________

ప్రవేశం వద్ద వ్యక్తులందరికి అటెస్టేషన్ మరియు/లేదా స్క్రీనింగ్ అనేది కొవిడ్-19 ఉన్న వ్యక్తులు ఎవరూ డిస్ట్రిక్ట్ ఫెసిలిటీలోకి ప్రవేశించకుండా పరిమితం చేసే చర్య. Office of Superintendent of Public Instruction (OSPI), అదేవిధంగా Department of Labor and Industries (L&I) ద్వారా ఈ ప్రక్రియ అవసరం అవుతుంది. (ఒకవేళ అవసరం అయితే పేపర్ కాపీలు లభ్యమవుతాయి; హెల్త్ చెక్ వెబ్‌సైట్ అనేక భాషల్లో లభ్యమవుతుంది).

**ఈ చర్యలకు మరింత నేపథ్యాన్ని అందించడానికి హెల్త్ స్క్రీనింగ్ మరియు అటెస్టేషన్ యొక్క నిర్వచనాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి:**

- స్క్రీనింగ్ - ఒకవేళ వారికి నిర్ధిష్ట లక్షణాలు ఉన్నా లేదా రోగలక్షణాలు ఉన్న ఎవరినైనా కాంటాక్ట్ చేసినట్లయితే మరేవరి ద్వారా అయినా (స్క్రీనర్) ద్వారా ఒక వ్యక్తిని అడిగే ప్రక్రియ. ఒకవేళ వ్యక్తి అన్ని ప్రశ్నలకు లేదు అని సమాధానం చెప్పినట్లయితే, స్క్రీనర్ వారి ఉష్ణోగ్రతను తీసుకుంటాడు. ఒకవేళ వారి ఉష్ణోగ్రత **100.4** కంటే తక్కువగా ఉన్నట్లయితే, వారు ఫెసిలిటీ లోపలకు వెళ్లగలుగుతారు.
- అటెస్టేషన్ – ఒక వ్యక్తి తమకు రోగలక్షణాలు లేవని, రోగలక్షణాలున్నవారి చుట్టూ లేనని, మరియు గత రెండు రోజుల్లో వారి ఉష్ణోగ్రత 100.4 కంటే తక్కువగా ఉన్నట్లుగా ఒక వ్యక్తి అటెస్ట్ (ధృవీకరించే) ప్రక్రియ. దీనిని మౌఖికంగా, ఒక ఫారాన్ని సబ్మిట్ చేయడం ద్వారా, లేదా రోస్టర్‌లో సంతకం చేయడం ద్వారా చేయవచ్చు.

LWSD ఫెసిలిటీలోనికి ప్రవేశించే వ్యక్తులు అందరూ కూడా డిస్ట్రిక్ట్ బిల్డింగ్ లోనికి ప్రవేశించడానికి OSPI మరియు L&I ద్వారా పేర్కొన్న ప్రమాణాలను కలిగి ఉన్నట్లుగా ముందుగా అటెస్టేషన్ అందించాలి. సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రతి LWSD ఫెసిలిటీలో ముందస్తుగా నిర్ధారించబడ్డ ప్రాంతం(లు) వద్ద దీని కొరకు ఒక స్టేషన్ లేదా స్టేషన్‌లను ఏర్పాటు చేస్తారు.

- స్కూలులోనికి ప్రవేశించే విద్యార్థులు అందరూ విధిగా డైలీ స్టూడెంట్ అటెస్టేషన్ ఫారాన్ని సబ్మిట్ చేయాలి లేదా అటెస్టేషన్ స్క్రీనర్ ద్వారా స్క్రీనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి:
    - ఒకవేళ ఎలిమెంటరీ విద్యార్థులు లేదా నాన్-వెర్బల్ విద్యార్థులు ఎలాంటి ఫారం లేకుండా వస్తే పేరెంట్/గార్డియన్‌కు విధిగా కాల్ చేయాలి, మరియు వారు ఫోన్ ద్వారా విధిగా అటెస్ట్ చేయాలి. విద్యార్థి తరువాత లాగ్ షీట్‌పై "స్క్రీన్డ్" వలే లాగ్ చేయబడతారు.
    - ఆన్‌సైట్‌లో 15 నిమిషాలకంటే తక్కువ సమయం ఉన్న విద్యార్థులు (ఉదాహరణకు, మెటీరియల్ పికప్ చేసుకోవడం), ఎలాంటి ఫారం లేకుండా విజిటర్ లాగ్ ద్వారా ప్రవేశించవచ్చు.
    - ఒకవేళ వారి వద్ద ఫిల్డ్-అవుట్ ఫారం లేనట్లయితే సెకండరీ స్టూడెంట్‌లు ఆన్‌సైట్‌లో ఫారాన్ని పూర్తి చేయవచ్చు.
- కొవిడ్-19 సూచనలు మరియు లక్షణాలను గమనించడానికి సిబ్బంది భౌతిక తనిఖీ, లేదా హెల్త్ స్క్రీనింగ్ కూడా నిర్వహిస్తారు.
- ఒకవేళ విద్యార్థి లేదా స్టాఫ్ మెంబర్ ఏవైనా కొవిడ్-19 రోగలక్షణాలను ప్రదర్శించినట్లయితే, వారిని ఇంటి వద్దనే ఉండమని కోరతారు.
- స్కూలుకు వచ్చిన తరువాత సిబ్బంది విద్యార్థుల ఉష్ణోగ్రతను తీసుకుంటారు.
- వారు పికప్ కొరకు స్కూలు వద్ద వేచి ఉండేటప్పుడు లక్షణాలను అనుభవించిన విద్యార్థుల కొరకు ఒక క్వారంటైన్ రూమ్ (Q రూమ్) లభ్యమవుతుంది.
- ఏవైనా నాన్-కొవిడ్ సంబంధిత సమస్యల కొరక విడిగా హెల్త్ రూమ్ లభ్యమవుతుంది.

**అటెస్టేషన్ ఫారాల(బహుళ భాషల్లో)ను LWSD వెబ్‌సైట్‌లో ఇక్కడ కనుగొనవచ్చుwebsite here: https://www.lwsd.org/attestation.**

# రవాణా ఆరోగ్య మరియు భద్రతా ప్రోటోకాల్‌లు

Lake Washington School District

**ఈ సమయంలో రవాణా సేవలను అందించడంలో ఎలాంటి మార్పు లేదు, అయితే ప్రత్యేక విద్య మార్గాలు మరియు డ్రైవర్ ల సంఖ్య తగ్గించబడటం వల్ల విద్యార్థులందరినీ రవాణా చేసే మా సామర్థ్యం పరిమితం చేయబడవచ్చు. వారి బిడ్డను బస్సులో పంపాలని ఎవరు ప్లాన్ చేస్తున్నారనేది తెలుసుకోవడం కొరకు K-5 తల్లిదండ్రులకు ఒక సర్వే పంపబడింది మరియు ఆ ఇన్‌పుట్ ఆధారంగా రూట్‌లు అభివృద్ధి చేయబడతాయి. తగ్గించబడ్డ రైడర్‌షిప్ భౌతిక దూరం పాటించడానికి మద్దతు ఇవ్వడంలో సాయపడుతుందని మేం ఊహిస్తున్నాం. ఒకవేళ మా రవాణా సామర్థ్యాన్ని మించి సభ్యులు ఉన్నట్లయితే, వాక్ జోన్‌లు పెంచడం మరియు రూట్‌లను రీకాన్ఫిగర్ చేయడం వంటి సర్దుబాట్లను పరిగణనలోకి తీసుకోవాల్సి రావొచ్చు.**



## అటెస్టేషన్/స్క్రీనింగ్

తల్లిదండ్రులు విద్యార్థులను బస్టాప్‌కు పంపడానికి **ముందు** అస్వస్థ రోగలక్షణాల కొరకు మదింపు చేయాలి మరియు విద్యార్థుల ఉష్ణోగ్రత తీసుకోవాలి. ఒకవేళ వారి విద్యార్థి అస్వస్థతగా ఉన్నట్లయితే, తల్లిదండ్రులు వారిని స్కూలుకు పంపకుండానే ఇంటి వద్దనే ఉంచాలి.

### డ్రైవర్‌లు మరియు విద్యార్థులందరి కొరకు ప్రోటోకాల్స్

- బస్ డ్రైవర్‌లకు కొవిడ్-19 భద్రతా ప్రోటోకాల్స్‌తో శిక్షణ ఇవ్వబడింది.
- విద్యార్థులు బస్ స్టాప్ వద్ద వేచి ఉండేటప్పుడు మాస్క్ ధరించి, భౌతిక దూరాన్ని పాటిస్తారు.
- బస్సులో ఉన్నప్పుడు మాస్క్‌లు అవసరం.
- సరైన వెంటిలేషన్ మరియు గాలి ప్రవాహం కొరకు బస్సులోని ముందు మరియు వెనుక ఉండే అన్ని విండోలు మరియు అన్ని రూఫ్ హ్యాచ్‌లు ఓపెన్ చేయబడతాయి- బస్సు రైడ్ కొరకు విద్యార్థులు తగినవిధంగా డ్రెస్ చేసుకోవాలి.
- ఉదయంపూట, బస్టాప్ వద్ద, విద్యార్థులు బస్సు ఎక్కుతారు మరియు బస్సు వెనుక నుంచి ముందు వైపుకు సీట్లు నింపబడతాయి.
- భౌతిక దూరాన్ని గరిష్టం చేయడానికి సాధ్యమైనంత వరకు విద్యార్థులు ప్రతి సీటుకు ఒక విద్యార్థి చొప్పున కూర్చోవాలి. ఒకవేళ విద్యార్థులు సీట్లను పంచుకోవాల్సి వస్తే, వారు ఎల్లప్పుడూ సీటులోనే కూర్చోవాలి మరియు ముందువైపుకు చూస్తూ ఉండాలి.
- తోబుట్టువులు/గృహసభ్యులు ఎప్పుడూ ఒకే సీటులో కలిసి కూర్చోవాలి.
- స్కూలు వద్ద, సీటులో కూర్చోవాలని డ్రైవర్ విద్యార్థులకు గుర్తు చేస్తాడు. విద్యార్థులు బస్సులో ముందు నుంచి వెనక్కి నిష్క్రమిస్తారు.
- మధ్యాహ్నంపూట ఇంటికి వెళ్లేటప్పుడు, విద్యార్థులు బస్ స్టాప్‌లు ఆధారంగా వెనక నుంచి ముందుకు బస్సులోనికి ఎక్కువతారు- లాస్ట్ బస్ స్టాప్ చివర, మొదటి బస్ స్టాప్‌కు ముందు కూర్చుంటారు.
- బస్సులో తినడం మరియు తాగడం అనుమతించబడదు.
- బస్సులో ప్రవేశించేటప్పుడు మరియు విడిచిపెట్టేటప్పుడు విద్యార్థులు భౌతిక దూరాన్ని పాటించాలి.
- ప్రతి బస్సులో సీట్లు మరియు హ్యాండిల్స్‌తో సహా హై టచ్ పాయింట్‌లు రూట్‌ల మధ్య శుభ్రం చేయబడతాయి మరియు ప్రతిరోజూ చివరల్లో నిర్జలీకరణ పిచికారీ చేయబడుతుంది.

### Ill విద్యార్థి బస్సు ఎక్కడం

- బస్సు ఎక్కేటప్పుడు విద్యార్థి అస్వస్థతగా కనపడినట్లయితే, ఒక నిర్దిష్ట వరస కేటాయించబడుతుంది
- స్కూలుకు తెలియజేయడానికి డ్రైవర్ డిశ్పాచ్‌కు కాల్ చేస్తాడు
- వచ్చిన తరువాత విద్యార్థిని క్వారంటైన్ రూమ్ లేదా Q రూమ్‌కు పంపిస్తారు.

### బస్ అసైన్‌మెంట్‌లు

- K-1 కొరకు రూట్‌ల గురించి ఫిబ్రవరి 16, 2021లోపుగా తల్లిదండ్రులకు తెలియజేస్తారు.
- సమాచారాన్ని రవాణా వెబ్‌సైట్ https://www.lwsd.org/programs-and-services/transportation వద్ద కూడా కనుగొనవచ్చు.

# భౌతిక దూరం

Lake Washington School District

Lake Washington స్కూలు డిస్ట్రిక్ట్‌లోని అన్ని స్కూల్స్ విద్యార్థులు మరియు సిబ్బంది కొరకు ఒక సురక్షితమైన భౌతిక దూరాన్ని పాటించడానికి శ్రమిస్తున్నాయి. భౌతిక దూరం యొక్క నిర్ధిష్టాలు స్కూలును బట్టి మారతాయి, ప్రతి స్కూలుకు స్థిరంగా ఉండే కొన్ని వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి:




## క్లాస్‌రూమ్ సెటప్

- 6 అడుగుల భౌతిక దూరం ఉండేవిధంగా డెస్క్‌లు ఏర్పాటు చేస్తారు.
- పంచుకునే మెటీరియల్ ఉపయోగించడాన్ని మేం పరిమితం చేస్తాం.
- 6-అడుగుల జోన్‌లోపల ఇంటరాక్షన్‌లు కనిష్టం చేయడానికి బోధన రీడిజైన్ చేయబడింది.

## అటెన్డేషన్/రాక

- కుటుంబాలు రాక మరియు డిస్మిసల్ ప్రక్రియల గురించి స్కూలు-నిర్ధిష్ట సమాచారాన్ని పొందుతాయిజ
- విద్యార్థులను స్కూలుకు డ్రైవ్ చేసి తీసుకొచ్చే తల్లిదండ్రులు/సంరక్షకులకు నిర్ధారిత డ్రాప్ ఆఫ్/పికప్ ప్రాంతం ఉంటుంది మరియు వారి కార్లలో ఉండాలి. భౌతిక దూరం ఉండేలా పాటించడానికి నిర్ధారిత ప్రవేశ మరియు నిష్క్రమణ పాయింట్‌లు ఉపయోగించబడతాయి.

## విరామం

- విరామ సమయంలో మాస్క్‌లు అవసరం.
- 6 అడుగుల సామాజిక దూరం ఉన్నంత వరకు విద్యార్థులు బయట ఒక చిన్న "మాస్క్ బ్రేక్" తీసుకోవడానికి మాస్క్ తొలగించవచ్చు.
- విద్యార్థులు చిన్న బృందాల్లో ఉన్నప్పుడు భౌతిక దూరం పాటించేలా ప్రోత్సహించబడతారు.
- విరామం తరువాత, విద్యార్థులు వారి చేతులను శుభ్రం చేసుకోవాలి లేదా హ్యాండ్ శానిటైజర్ ఉపయోగించాలి.

## అల్పాహారాలు

- విద్యార్థులు తరగతి గదిలో తినరాదు లేదా తాగరాదు.
- షెడ్యూల్ టైమ్‌కు వెలుపల తినాల్సిన లేదా తాగాల్సిన విద్యార్థులు తరగతి గది వెలుపల పర్యవేక్షించబడే, నిర్ధారిత ప్రాంతాల్లో చేయాలి. విద్యార్థులు భౌతిక దూరాన్ని పాటిస్తూనే ఉంటారు.
- నిర్ధారిత ప్రాంతానికి చేరుకున్న తరువాత మరియు ఆ విధంగా చేయమని ఆదేశించినప్పుడు మాత్రమే విద్యార్థులు వారి మాస్క్‌ని తొలగించాలి. విద్యార్థులు వారి మాస్క్‌లను తాకడానికి ముందు హ్యాండ్ శానిటైజర్‌ని ఉపయోగించాలి.
- విద్యార్థులు వారి ఆహారం/తాగడం పూర్తి చేసిన తరువాత, హ్యాండ్ శానిటైజర్ ఉపయోగించాలని మరియు తరువాత తిరిగి మాస్క్‌లు పెట్టుకోవాలని ఆదేశించబడతారు. విద్యార్థులు తరగతి గదికి తిరిగి రావడానికి ముందు వారి చేతులను కడుక్కుంటారు లేదా హ్యాండ్ శానిటైజర్‌ని ఉపయోగిస్తారు.
- విద్యార్థి వారి మాస్క్ పాడైపోయినా లేదా పోగొట్టుకున్నట్లయితే స్కూలు వద్ద అదనపు మాస్క్‌లు ఉండాలి.

## భోజనాలు

- ఉచిత భోజనాన్ని పొందాలని కోరుకునే విద్యార్థులు ప్రతిరోజు ముగింపుసమయంలో లంచ్ మరియు బ్రేక్‌ఫాస్ట్ ఉండే గ్రాబ్ అండ్ గో బ్యాగ్‌ని ఇంటికి తీసుకెళ్లగలుగుతారు.

## నడకమార్గాలు

- నడకమార్గాలు మరియు ఉమ్మడి ప్రదేశాల్లో 6 అడుగుల దూరాన్ని పాటించేలా సైనేజీ విద్యార్థులను ప్రోత్సహిస్తుంది.
- ఏ సమయంలోనైనా నడకమార్గాల్లో విద్యార్థుల సంఖ్యను పరిమితం చేయడానికి ట్రాన్సిషన్ సమయాలు విడతలవారీగా ఉంటుంది.
- బిల్డింగ్‌ల చుట్టూ ఉండే సైన్ బోర్డులు చేతులు కడుక్కోవడం, సామాజిక దూరం పాటించడం మరియు ఫేస్ కవింగ్‌ల గురించి పునరుద్ఘాటిస్తాయి.
- బిల్డింగ్‌లు అంతటా కూడా హ్యాండ్ శానిటైజర్ స్టేషన్‌లు ఇన్‌స్టాల్ చేయబడ్డాయి.

# భౌతిక దూరం

## బాత్‌రూమ్‌లు

- బాత్‌రూమ్ సామర్థ్యం పరిమితం చేయబడుతుంది, మరియు కెపాసిటీ చేరుకున్నప్పుడు విద్యార్థులు బయట వేచి ఉండాలి.

## చేతులు శుభ్రం చేసుకోవడం

క్రిముల వ్యాప్తిని నిరోధించడానికి, కనీసం 20 సెకండ్లపాటు సబ్బు మరియు నీటితో మీ చేతులను శుభ్రం చేసుకోవాలని లేదా చేతులు శుభ్రం చేనుకోవడానికి కనీసం 60% ఆల్కహాల్‌తో హ్యాండ్ శానిటైజర్ ఉపయోగించాలని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ సిఫారసు చేస్తోంది. హ్యాండ్ శానిటైజర్ మంచి హ్యాండ్ వాషింగ్ విధానాలను రీప్లేస్ చేయదు.




- విద్యార్థులు మరియు సిబ్బంది భవంతిలోనికి ప్రవేశించిన తరువాత చేతులను శుభ్రం చేసుకోవడం లేదా శానిటైజ్ చేసుకోవాల్సి ఉంటుంది మరియు రోజంతా కూడా తరచుగా చేతులను శుభ్రం చేసుకోవడం మరియు/లేదా శానిటైజ్ చేసుకోమని కోరతారు.

## శానిటైజేషన్

- డోర్ హ్యాండిల్స్, కుళాయిలు మరియు రెయిలింగ్‌లు వంటి అధికంగా తాకేప్రాంతాల్లో రోజువారీగా మెరుగైన నిర్జలీకరణను మేం అమలు చేశాం.
- మేం స్కూలు అంతటా కూడా హ్యాండ్ శానిటైజర్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా మా బిల్డింగ్‌ల్లో ఏదైనా ఒకదానిలో యాక్టివ్ కొవిడ్-19 ఘటన జరిగినట్లయితే, లోతుగా శుభ్రం చేయడానికిమేం ఎలక్ట్రోస్టాటిక్ స్ప్రేయర్‌లను ఉపయోగిస్తాం. (ఎలక్ట్రోస్టాటిక్ స్ప్రేయర్ గాలి మరియు స్ప్రేయర్ లోపల ఉండే ఎలక్ట్రోడ్ ద్వారా ఆటమైజ్డ్ చేయబడ్డ ఒక ద్రావణాన్ని ఉపయోగిస్తుంది. స్ప్రేలో ధనావేశపూరిత కణాలుంటాయి, ఇవి ఉపరితలాలు మరియు వస్తువులను గట్టిగా పట్టుకొని ఉంటాయి.)

## వెంటిలేషన్

- ప్రతి భవంతిలో తాజాగాలి యొక్క ప్రవాహం గరిష్టం చేయబడుతుంది.
- డిస్ట్రిక్ట్‌వ్యాప్తంగా అన్ని ఎయిర్ ఫిల్టర్‌లు ఆక్యుపెన్సీకి ముందు రీప్లేస్ చేయబడ్డాయి మరియు MERV-10 కనీస రేటింగ్‌ని కలిగి ఉన్నాయి.

## సందర్శకులు

- అత్యవసరం అని భావించిన సందర్శకులకు పరిమితం చేయబడతారు.
- ఇన్-పర్సన్ లెర్నింగ్ సమయంలో తల్లిదండ్రులు మరియు సంరక్షకులు క్యాంపస్‌లోనికి అనుమతించబడరు.
- డ్రాప్ ఆఫ్ ఐటమ్‌లు, ఔషధాలు వంటి కీలకమైన ఐటమ్‌లకు మాత్రమే పరిమితం చేయబడతాయి.
- కీలకం కావు అని భావించే డ్రాప్ ఆఫ్ఐటమ్‌లు నిషేధించబడతాయి (ఇనుస్ట్రుమెంట్‌లు, హోమ్ వర్క్, ప్రాజెక్ట్‌లు మొదలైనవి)

## వాలంటీర్‌లు


- స్టాఫ్ సభ్యుడి ద్వారా మన స్కూల్స్‌లో ఏదైనా అత్యావశ్యక వ్యక్తిగత వాలంటీరింగ్ కొరకు, వాలంటీర్:
  - విధిగా ఆమోదించబడ్డ LWSD వాలంటీర్ అయి ఉండాలి,
  - సిబ్బంది భవంతిలో ఉండటం కొరకు అదే అటెస్టేషన్ ప్రక్రియ/స్క్రీనింగ్ ప్రక్రియ ద్వారా వెళ్లాల్సి ఉంటుంది, మరియు
  - అన్నివేళలా మాస్క్‌ని ధరించడం మరియు భౌతిక దూరం పాటించే ఆవశ్యకతలను పాటించడంతో సహా అన్ని భద్రతా ప్రోటోకాల్స్‌ని అనుసరిస్తాం.

# కొవిడ్-19 రోగలక్షణాల గైడెన్స్

Lake Washington School District

## Centers for Disease Control (CDC) ప్రకారంగా అత్యంత సాధారణ రోగలక్షణాల్లో ఇవి ఉంటాయి:

- 100.4 లేదా అంతకంటే ఎక్కువ జ్వరం
- దగ్గు
- శ్వాస తక్కువగా తీసుకోవడం లేదా శ్వాస తీసుకోవడం
- చలి
- అలసట
- కండరాల నొప్పి లేదా శరీర నొప్పులు
- తలనొప్పి
- రుచి లేదా వాసన భావన కోల్పోవడం
- గొంతు నొప్పి
- ముక్కు రద్దీ లేదా ముక్కు కారడం
- వికారం లేదా వాంతులు
- డయేరియా, మరియు/లేదా
- డాక్యుమెంట్ చేయబడ్డ ముందస్తు పరిస్థితికి సంబంధం లేని కొత్త అస్వస్థత యొక్క ఇతర సూచనలు




**కొవిడ్-19 రోగలక్షణాలు ఎదుర్కొంటున్న ధృవీకరించబడ్డ కొవిడ్-19 కేసులకు బహిర్గతమైనట్లుగా తెలియని అస్వస్థత కలిగిన వ్యక్తుల కొరకు**

- ఒకవేళ కొవిడ్-19 టెస్టింగ్ చేయనట్లయితే- జ్వరం తగ్గిన తరువాత (ఔషధాలు ఉపయోగించుకుండా) మరియు రోగలక్షణాలు మెరుగైన తరువాత మరియు రోగలక్షణాలు మొదటగా కనిపించిన 10 రోజులు గడిచిపోయినట్లయితే 24 గంటలపాటు ఇంటివద్దనే ఉండండి. స్కూలుకు తిరిగి ఎప్పుడు రావాలనే దానిపై మార్గదర్శనం కొరకు దయచేసి స్కూలు నర్సును సంప్రదించండి.
- ఒకవేళ కొవిడ్-19 టెస్టింగ్ నెగిటివ్ అయితే- జ్వరం తగ్గిన( ఔషధాలు ఉపయోగించుకుండా) మరియు రోగలక్షణాలు మెరుగైన తరువాత 24 గంటలపాటు ఇంటి వద్దనే ఉండండి. స్కూలుకు ఎలా తిరిగి రావాలనే దానిపై మార్గదర్శనం కొరకు దయచేసి స్కూలు నర్సును సంప్రదించండి.

**కొవిడ్-19 రోగలక్షణాలు ఎదుర్కొంటున్న ధృవీకరించబడ్డ కొవిడ్-19 కేసులకు బహిర్గతమైనట్లుగా తెలిసిన అస్వస్థత కలిగిన వ్యక్తుల కొరకు**

- ధృవీకరించబడ్డ కొవిడ్-19 కేసును కాంటాక్ట్ చేసిన తరువాత, 14 రోజులపాటు ఇంటి వద్దనే ఉండండి, మరియు
- జ్వరం వచ్చిన తరువాత 24 గంటలకు తగ్గింది మరియు రోగలక్షణాలు మెరుగయ్యాయి, మరియు
- అన్ని లక్షణాలు మొదట కనిపించి 10 రోజులు గడిచాయి.
- అస్వస్థతగా ఉండి మరియు కొవిడ్-19కు ఎక్స్‌పోజ్ అయిన తెలిసిన వ్యక్తులు వారి హెల్త్‌కేర్ ప్రొవైడర్‌ని సంప్రదించాలి మరియు టెస్టింగ్ కోరాలి.

**ఒకవేళ మీకు అస్వస్థతగా ఉన్నట్లయితే, దయచేసి ఇంటి వద్దనే ఉండండి.**

మీకు ఏవైనా ప్రశ్నలు ఉన్నట్లయితే, దయచేసి మీ స్కూలును సంప్రదించండి.

- పేరెంట్‌లు/గార్డియన్‌లు మరియు విద్యార్థులు- ఏవైనా ప్రశ్నలకు స్కూలు నర్సుతో కలిసి పనిచేస్తారు.
- స్టాఫ్ ఏవైనా ప్రశ్నలపై వారి బిల్డింగ్ కొవిడ్-19 సూపర్‌వైజర్ లేదా బిల్డింగ్ అడ్మినిస్ట్రేటర్‌తో పనిచేస్తారు.
- ఏదైనా సందేహం ఉన్నట్లయితే, వర్క్ లేదా స్కూలుకు తిరిగి వచ్చేందుకు మిమ్మల్ని క్లియర్ చేసేంత వరకు ఇంటి వద్దనే ఉండండి.

**ఒకవేళ మీరు అస్వస్థత వల్ల పని లేదా స్కూలుకు రాలేకపోయినట్లయితే మరియు కొవిడ్-19కు పాజిటివ్‌గా టెస్ట్ చేయబడినట్లయితే, దయచేసి వెంటనే స్కూలుకు తెలియజేయండి.**



# పాజిటివ్ కేసులు మరియు సస్పెండెడ్ కేసుల కొరకు ప్రతిస్పందన ప్రోటోకాల్స్

Lake Washington School District

**మన స్కూల్స్‌లో కొవిడ్-19 కొరకు ధృవీకరించబడ్డ కేసులు ఉండవచ్చు. డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటర్‌లు ప్రతిస్పందించేవిధంగా టూల్స్ అందించే ప్లాన్ డిస్ట్రిక్ట్‌కు ఉంది.**

**ఒకవేళ విద్యార్థులు లేదా సిబ్బంది కొవిడ్- 19 నిర్ధారించబడినట్లయితే, ఆ బిల్డింగ్‌లోని కొవిడ్-19 సూపర్‌వైజర్‌కు విధిగా తెలియజేయాలి. నోటిఫై చేయబడ్డ తరువాత, పాజిటివ్ కేసేస్ యొక్క డిస్ట్రిక్ట్ పాలసీల ద్వారా కట్టుబడి ఉండేందుకు కొవిడ్-19 సూపర్‌వైజర్ దిగువవాటిని అమలు చేస్తాడు:**

1. ఉద్యోగి/విద్యార్థితో కొవిడ్-19 పాజిటివ్ కేస్ ఇన్‌టేక్ ఫారం పూర్తి చేయండి (మెడికల్ కో ఆర్డినేటర్ పూర్తిచేయబడ్డ ఫారం యొక్క ఒక కాపీని పొందుతారు).
2. బిల్డింగ్ కొవిడ్-19 భద్రతా టీమ్‌ని అలర్ట్ చేయడం:
    a. మెడికల్ కో ఆర్డినేటర్
        i. కొవిడ్19 సూపర్‌వైజర్ నుంచి కొవిడ్19 పాజిటివ్ కేస్ ఇన్‌టేక్ ఫారం రివ్యూ పూర్తి చేయబడింది
        ii. అవసరమైన టెంప్లెట్ లెటర్‌లు అన్ని పంపించినట్లుగా ధృవీకరిస్తారు
        iii. కుటుంబాలు మరియు స్టాఫ్ ఫారం కొరకు తిరిగి స్కూలుకు రావడం సమాచారాన్ని ఉపయోగించి స్కూలు/పనికి తిరిగి వచ్చే ప్లాన్‌ని అభివృద్ధి చేస్తారు.
    b. కస్టోడియల్ కో ఆర్డినేటర్
        i. రెస్పాన్స్ క్లీనింగ్ ప్రోటోకాల్స్ యాక్టివేట్ చేయబడినట్లుగా ధృవీకరిస్తారు
    c. సైనేజీ కో ఆర్డినేటర్
        i. క్లీనింగ్ చేయాల్సిన అవసరం ఉన్న ప్రాంతాల్లోనికి ప్రజలు రాకుండా నిరోధించడం
        ii. పోస్ట్ల సైనేజీ అవసరం
3. అలర్ట్ ECC కో ఆర్డినేటర్
    a. వర్క్ ఆర్డర్‌లు మరియు అలర్ట్‌లను ప్రారంభిస్తారు
    b. ప్రశ్నలకు ప్రతిస్పందిస్తారు మరియు ప్రతిస్పందన అంతటా కూడా మద్దతు అందిస్తారు
    c. అలర్ట్ లెవల్ డైరెక్టర్- బిల్డింగ్ ఆపరేషనల్ సపోర్ట్ అందిస్తారు
4. నిర్వహణ మరియు/లేదా బోధనా ప్రభావాలు మదింపు చేయడానికి కన్సల్టేషన్ మీటింగ్‌లో పాల్గొంటారు.

## అనుమానిత కేసు

ఒక వ్యక్తి కొవిడ్-19 రోగలక్షణాలు కనపరుస్తూ మరియు పరీక్షించబడనట్లయితే లేదా టెస్ట్ ఫలితాల కొరకు వేచి ఉన్నట్లయితే దానిని కొవిడ్-19 అనుమానిత కేస్‌గా నిర్వచిస్తారు. కొవిడ్-19 అనుమానిత కేసును ఎవరైనా నివేదించినా లేదా అనుమానిత కేసు/బహిర్గతం గురించి పుకార్లు నివేదించబడినట్లయితే, వాస్తవాలను రాబట్టడానికి కొవిడ్-19 సూపర్‌వైజర్ ఆ వ్యక్తితో నేరుగా మాట్లాడతారు. అనుమానిత కేసు రిపోర్ట్ ఖచ్చితంగా ఉన్నట్లయితే, కొవిడ్-19 సూపర్‌వైజర్ కొవిడ్-19 లక్షణాలతో ఉన్న విద్యార్థులు/సిబ్బందిని నిర్వహించే చెక్‌లిస్ట్‌ని అనుసరిస్తాడు. అనుమానిత కేసు రిపోర్ట్ సరిగ్గా లేనట్లయితే, కొవిడ్-19 సూపర్‌వైజర్ ఆ సమాచారాన్ని అనుమానిత కేసు నివేదించిన పార్టీలకు రిలే చేస్తాడు.

**రోగలక్షణాలు ఉండి మరియు పరీక్షలు చేయించని ఎవరైనా, దిగువ కారణాల కొరకు ఇంటి వద్ద మరియు ఇతరులకు దూరంగా ఉండాలి:**

- రోగలక్షణాలు కనిపించినప్పటి నుంచి కనీసం 10 రోజులు
- మరియు జ్వరం తగ్గిన తరువాత 24 గంటలు (జ్వరం తగ్గించే ఔషధం లేకుండా)
- మరియు రోగలక్షణాలు మెరుగయ్యాయి.
- మరియు స్కూలు మెడికల్ కో ఆర్డినేటర్ ద్వారా స్కూలు లేదా పనికి తిరిగి వచ్చేందుకు ఆమోదించబడ్డారు.

**రోగలక్షణాలు ఉన్న మరియు కొవిడ్-19 కొరకు టెస్ట్ చేయబడ్డ మరియు నెగిటివ్ రిజల్ట్ అందుకున్న ఎవరైనా కూడా దీని తరువాత తిరిగి రావచ్చు:**

- మరియు జ్వరం తగ్గిన తరువాత 24 గంటలు (జ్వరం తగ్గించే ఔషధం లేకుండా)
- మరియు రోగలక్షణాలు మెరుగయ్యాయి.
- మరియు స్కూలు మెడికల్ కో ఆర్డినేటర్ ద్వారా స్కూలు లేదా పనికి తిరిగి వచ్చేందుకు ఆమోదించబడ్డారు.

## విద్యార్థి, ఫ్యామిలీ మరియు స్టాఫ్ కమ్యూనికేషన్

Lake Washington స్కూలు డిస్ట్రిక్ట్ స్కూలు మరియు డిస్ట్రిక్ట్ ఫెసిలిటీస్‌పై ప్రభావం చూపించే కొవిడ్ పాజిటివ్ కేసుల గురించి స్టాఫ్ మరియు కుటుంబాలకు సమాచారం ఇచ్చేందుకు కృషిచేస్తుంది, అదేవిధంగా వ్యక్తుల గోప్యతని కూడా గౌరవిస్తుంది.

- ప్రతి పాజిటివ్ కొవిడ్ కేస్ కొరకు, ఫోన్ ద్వారా (LWSD మరియు ఆరోగ్య శాఖ) మరియు ఫోన్ ద్వారా క్లోజ్ కాంటాక్ట్‌లకు తెలియజేయబడుతుంది.
- క్లోజ్ కాంటాక్ట్‌లకు రహస్య, వ్యక్తిగత నోటిఫికేషన్ తరువాత, Public Health Seattle & King County ద్వారా ఆదేశించబడ్డ విధంగా అదనపు కమ్యూనికేషన్ అందించబడుతుంది.

## బిల్డింగ్/ఆపరేషనల్

Lake Washington స్కూల్ డిస్ట్రిక్ట్ ప్రతి పాఠశాల మరియు భవనంలో ఒక సమన్వయ నిర్జలీకరణ ప్రోటోకాల్ అమలు చేసింది. పాజిటివ్ కొవిడ్-19 కేసు గుర్తించిన సందర్భంలో, మరియు వర్క్ స్పేస్‌తో కాంటాక్ట్ ఉన్నట్లయితే, అదనపు చర్య కొరకు, వీటితో సహా చర్యలు తీసుకోబడతాయి:

- నిర్జలీకరణ ప్రోటోకాల్ అమలును కొనసాగించడం.
- టార్గెట్ క్లోజర్ –నిర్జలీకరణ ప్రోటోకాల్స్ పూర్తి చేసేంత వరకు ప్రభావిత ప్రాంతాలను క్లోజ్ చేయడం
- స్వల్ప- లేదా దీర్ఘకాలిక మూసివేత- ప్రజారోగ్య అధికారులను సంప్రదించిన తరువాత నిర్ణయం తీసుకోబడుతుంది (ఇది చాలా అరుదైనది).

## క్వారంటైన్ ప్రభావం

పాజిటివ్ కొవిడ్-19 రోగనిర్ధారణ జరిగినట్లయితే Lake Washington స్కూల్ డిస్ట్రిక్ట్ అవసరమైన ఆరోగ్య డిపార్ట్ మెంట్ కాంటాక్ట్ ట్రేసింగ్ మరియు క్వారంటైన్ చర్యలను పాటిస్తుంది. దీని ఫలితంగా ఆరోగ్య శాఖ మమ్మల్ని ఆదేశించిన మేరకు విద్యార్థులు మరియు కొంతమంది సిబ్బంది ఇన్-పర్సన్ లెర్నింగ్ వాతావరణాల్లోకి మరియు బయటకు వెళ్లడం జరుగుతుంది.

రిమైండర్ వలే, ఆరోగ్య డిపార్ట్‌మెంట్ ద్వారా అవసరమైన విధంగా, విద్యార్థి లేదా స్టాఫ్ సభ్యుడు పాజిటివ్ కొవిడ్-19 రోగనిర్ధారణ చేయబడినప్పుడు, క్లోజ్ కాంటాక్ట్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించబడుతుంది. క్లోజ్ కాంటాక్ట్‌లో ఉన్నట్లు నిర్ధారించబడ్డ విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా నోటిఫై చేయబడుతుంది, మరియు విద్యార్థి 14 రోజుల పాటు క్వారంటైన్‌లో ఉండాల్సి ఉంటుంది. విద్యా కార్యక్రమాలను ఎలా కొనసాగించాలనే దానిపై కేస్‌వారీగా నిర్ధారించబడతాయి.

ఒకవేళ ఆరోగ్య శాఖ సలహా ఇచ్చినట్లయితే మొత్తం స్కూలు మూసివేయబడుతుంది. ఇన్-పర్సన్ స్కూలుకు మార్పుల గురించి స్కూలు సాధ్యమైనంత త్వరగా కుటుంబాలకు తెలియజేయడానికి అత్యుత్తమ చర్యలు తీసుకుంటుంది.

# సాయం మరియు సపోర్ట్

Lake Washington School District

**కుటుంబాల నుంచి ఆందోళనలను అత్యుత్తమంగా పరిష్కరించడం కొరకు, అత్యంత సమాచారం ఉన్న వ్యక్తితో, పరిస్థితికి దగ్గరగా ఉండే వ్యక్తులతో ప్రారంభించాలని మేం సిఫారసు చేస్తాం. ఆందోళనకు దగ్గరగా ఉండే టీచర్ లేదా స్టాఫ్ సభ్యుడితో మొట్టమొదటి లెవల్‌లోనే సమస్య పరిష్కరించబడాలనేది మా లక్ష్యం తద్వారా సమస్య వేగంగా మరియు మర్యాదపూర్వకంగా పరిష్కరించబడుతుంది.**

ఒక పరిష్కారానికి చే◌ేరుకోవడానికి అదనపు వ్యక్తులు అవసరం అయితే, కమ్యూనికేషన్ యొక్క చైయిన్ ద్వారా ముందుకు సాగుతుంది.

1. టీచర్/స్టాఫ్ సభ్యుడు
2. ప్రిన్సిపల్/అసోసియేట్ ప్రిన్సిపాల్
3. లెవల్ డైరెక్టర్
4. అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ స్కూల్ సపోర్ట్
5. సూపరింటెండెంట్

## అదనపు వనరులు:

- LWSD వెబ్‌సైట్ – www.lwsd.org/pathway-forward
- LWSD పాత్‌వే ఫార్వర్డ్ తరచుగా అడిగే ప్రశ్నలు (FAQ): https://www.lwsd.org/pathway-forward/pathway-forward-faq
- Centers for Disease Control (CDC) వెబ్‌సైట్: https://www.cdc.gov/coronavirus/2019-nCoV/index.html
- పబ్లిక్ హెల్త్ | సీటెల్ & కింగ్ కౌంటీ వెబ్‌సైట్: https://www.kingcounty.gov/depts/health/covid-19.aspx
- Washington State డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్: K-12 స్కూల్స్ కొరకు టూల్‌కిట్: https://www.doh.wa.gov/Portals/1/Documents/1600/coronavirus/DecisionTree-K12schools.pdf

Lake Washington స్కూలు డిస్ట్రిక్ట్ తన ప్రోగ్రామ్‌లు మరియు కార్యకలాపాల్లో జాతి, రంగు, జాతీయ మూలం, లింగం, వైకల్యం, వయస్సు, లింగం, వైవాహిక స్థితి, మతం, గౌరవప్రదంగా డిశ్చార్జ్ అయిన వెటరన్, సైనిక హోదా, లైంగిక దృక్పథం, లింగ వ్యక్తీకరణ, లింగ గుర్తింపు, ఏదైనా ఇంద్రియ, మానసిక లేదా శారీరక వైకల్యం, లేదా వైకల్యం ఉన్న వ్యక్తి శిక్షణ పొందిన గైడ్ డాగ్ లేదా సర్వీస్ జంతువును ఉపయోగించడం ఆధారంగా వివక్ష చూపదు మరియు బాయ్ స్కౌట్స్ మరియు ఇతర నిర్ధారిత యువజన బృందాలకు సమాన ప్రాప్యతను అందిస్తుంది. ఆరోపిత వివక్షకు సంబంధించిన ప్రశ్నలు మరియు ఫిర్యాదులను హ్యాండిల్ చేయడం కొరకు దిగువ పేర్కొన్న ఉద్యోగులు నియమించబడ్డారు:

| సివిల్ రైట్స్ కో ఆర్డినేటర్ | టైటిల్ IX కో ఆర్డినేటర్ | సెక్షన్ 504/ADA కో ఆర్డినేటర్ |
|---|---|---|
| Executive Director of Human Resources<br>16250 NE 74th Street<br>Redmond, WA 98052<br>425-936-1266<br>civilrights@lwsd.org | Director of Athletics & Activities<br>16250 NE 74th Street<br>Redmond, WA 98052<br>425-936-1367<br>titleix@lwsd.org | Director of Special Services<br>16250 NE 74th Street<br>Redmond, WA 98052<br>425-936-1407<br>section504@lwsd.org |